**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

తనువుగాయపడగ తర్వాత మానును
మనసు గాయ మైన మరచిపోరు
తూట కన్నజూడ మాటయే బాధించు
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 171 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 17-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00



# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్



- మెరుపు వరదలతో ఇళ్లు,రోడ్లు ధ్వంసం

డెహ్రాడూన్

ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాడూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. -మిగతా 2 లో



# కోలుకుంటున్న ఓజోన్ పొర

- అంతర్జాతీయ దేశాల నిరంతర చర్యల వల్ల ఈ సక్సెస్ సాధ్య
- గుడ్ న్యూస్ చెప్పిన ఐక్యరాజ్యసమితి

న్యూయార్క్

ఐక్యరాజ్యసమితి శుభవార్త చెప్పింది. భూమికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొర కోలుకుంటున్నట్లు వెల్లడించింది. రానున్న దశాబ్దాల్లో ఆ ఓజోన్ రంధ్రం పూర్తిగా మూసుకుపోనున్నట్లు యూఎన్ తన నివేదికలో పేర్కొన్నది. అంతర్జాతీయ దేశాల నిరంతర చర్యల వల్ల ఈ సక్సెస్ సాధ్యమైనట్లు యూఎన్ తెలిపింది. యూఎన్ వరల్డ్ మెటియోరోలాజికల్ ఆర్గనైజేషన్ దీనిపై కొత్త నివేదికను రిలీజ్ చేసింది. అంటార్కిటికాపై ఉన్న ఓజోన్ రంధ్రం గతంతో పోలిస్తే 2024లో చిన్నగా ఉన్నట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు.ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రస్ కూడా స్టేట్మెంట్ రిలీజ్ చేశారు. ఓజోన్ పొర కోలుకుంటోందన్నారు. శాస్త్రవేత్తలు ఇచ్చిన హెచ్చరికలు పనిచేసినట్లు ఆయన తెలిపారు. దీని వల్ల ప్రగతి సాధ్యమవుతోందన్నారు. ఓజోన్ బులెటిన్ 2024ను ప్రపంచ వాతావరణ సంస్థ పబ్లిష్ చేసింది. సహజసిద్ధమైన -మిగతా 2 లో



# చూద్దాం..చేద్దాం

- భారత్, అమెరికా మధ్య ముగిసిన చర్చలు
- ఏడు గంటలకుపైగా వాణిజ్య ఒప్పందంపై భేటీ
- కొలిక్కిరాని ఆరో విడత ద్వైపాక్షిక సమావేశం

న్యూఢిల్లీ

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై సుధీర్ఘ చర్చలు జరిగాయి. మంగళవారం ఏడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో అమెరికా నుంచి చీఫ్ నెగోషియేటర్ బ్రెండన్ లించ్, భారత్ నుంచి అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ హాజరయ్యారు. ఇరుదేశాలమధ్య వాణిజ్య ఒప్పందంపై నిర్ణయానికి రాలేదని సమాచారం. అయితే అమెరికా తన డిమాండ్లను భారత్‌పై రుద్దేలా ఉన్నాయని అధికారవర్గాలు ధ్రువీకరించాయి. అమెరికా తమ పాడి, వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలో విక్రయించాలని కోరుకుంటోంది. మోడీ తలొగ్గితే..ఆయా రంగాలపై ఆధారపడిన ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకించే అవకాశముంది. ట్రంప్ అధికారంలో వచ్చాక ద్వైపాక్షిక భేటీలు ఐదుసార్లు జరిగినా కొలిక్కిరాలేదు. తాజాగా ఆరోసారి భేటీ అయినా చూద్దాం.. చేద్దామనేంత వరకే సమావేశం సాగిందని తెలిసింది.

# జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలి




ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి

- జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం
- ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధం
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన


హైదరాబాద్,

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు -మిగతా 2 లో

# మతమార్పిళ్లు 'మోసపూరితం' అని తేల్చేదెవరు..?

- సుప్రీంకోర్టు సూటి ప్రశ్న
- పలు రాష్ట్రాలకు నోటీసులు


2 లో



# తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్స్ పోటీలు


- పోటీలో ఎంపికైన షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష
- పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు

హైదరాబాద్

తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను -మిగతా 2 లో

# తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీ

- ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




హైదరాబాద్,

తెలంగాణలో పలు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ నియామకమయ్యారు. ఎన్వీఎస్‌రెడ్డిని హెచ్ఆర్ఎం ఎండీ బాధ్యతలు అప్పగించింది. మహిళ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా బదిలీ చేసింది. ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా -మిగతా 2 లో

# రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు

- పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శం
- పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,

భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, -మిగతా 2 లో

# కొత్త డిస్కంకు ఓకే


మంత్రివర్గ ఆమోదం తర్వాత అమల్లోకి..

- ఆస్తులు, సిబ్బంది విభజన
- పీపీఏలు, నిధులు, బకాయిలపై స్పష్టత
- ఇంధనశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

రాష్ట్రంలో మరో నూతన విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మంగళవారం ఇంధనశాఖపై సమీక్ష సందర్భంగా అధికారులు కొత్త డిస్కం ప్రతిపాదనల్ని సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు ఉన్నాయి. కొత్త డిస్కం ఏర్పాటుతో వీటి సంఖ్య మూడుకు చేరనుంది. అధికారుల ప్రాథమిక ప్రణాళికల ప్రకారం వ్యవసాయం, మేజర్, మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. మూడవ డిస్కంలో విద్యుత్ -మిగతా 2 లో




# భారత దాడిలో మసూద్ అజర్ కుటుంబం చిన్నాభిన్నం

జైషే మహ్మద్ కమాండర్ వెల్లడి

ఇస్లామాబాద్

కశ్మీర్‌లోని పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో జైషే మహ్మద్ టాప్ కమాండర్ మసూద్ అజర్ కుటుంబం బహవల్‌పూర్‌లో చిన్నాభిన్నం అయిపోయిందని జేఈఎం కమాండర్ మసూద్ ఇలియాస్ కాశ్మీరీ ఒప్పుకున్నారు. భారత వాయుసేన వారి రహస్య స్థావరంలోకి చొరబడి ఎలా నాశనం చేసిందనే విషయాన్ని ఆయన ఒక బహిరంగ సభలో వెల్లడించారు. ఆవేశంతో ఉర్దూలో -మిగతా 2 లో



# ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

- కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి

న్యూఢిల్లీ,

ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. -మిగతా 2 లో

## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

(మొదటి తరువాయి)

తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రాడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు- విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 – 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

## కోలుకుంటున్న ఓజోన్ పొర

(మొదటి తరువాయి)

పరిణామాల వల్ల ఓజోన్ పొర సన్నగిల్లడం నిలిచిపోయినట్లు పేర్కొన్నది. కానీ దీర్ఘకాలంగా ఆలోచిస్తే, అది శాస్త్రవేత్తల ఘనతగా తెలిపారు. క్లోరోఫ్లోరో కార్బన్స్ వినియోగంపై అంతర్జాతీయంగా వత్తిడి తేవడం వల్లే ఓజోన్ పొర బలహీనపడడం ఆగినట్లు చెప్పారు.వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా బులెటిన్ రిలీజ్ చేశారు. వియన్న కన్వెన్షన్ 40వ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నారు. ఆ నాటి సదస్సులో ప్రపంచ దేశాలు ఓజోన్ పొర సన్నగిల్లడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 1975లో ఆ కన్వెన్షన్ జరిగింది. ఆ తర్వాత 1987లో మాంట్రియల్ ప్రోటోకాల్ రిలీజ్ చేశారు. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఏరోసోల్ స్ప్రేస్‌లో ఓజోన్ పొరను బలహీనపరిచే పదార్థాల వినియోగాన్ని తగ్గించాలని నిర్ణయించారు.ప్రస్తుతం ఓజోన్ పొర రికవరీ ట్రాక్‌లో ఉందన్నారు. ఈ శతాబ్ధం మధ్య కాలం వరకు .. 1980 తరహా స్థాయికి ఓజోన్ పొర చేరుకుంటుందని అంచనా వేశారు. దీని వల్ల స్కిన్ క్యాన్సర్లు, క్యాటరాక్టులు తగ్గుతాయన్నారు. అతినీలలోహిత కిరణాల వల్ల జరిగే నష్టాలు నివారించబడుతాయని రిపోర్టులో తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 29న అంటార్కిటికా వద్ద ఓజోన్ పొర 46.1 మిలియన్ టన్నుల మాస్ డెఫిసిట్‌తో ఉందని, ఇది 1990–2020 దశకంతో పోలిస్తే తక్కువ అని రిపోర్టులో పేర్కొన్నారు.

## తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీ

(మొదటి తరువాయి)

కృష్ణ ఆదిత్యకు అదనపు బాధ్యతలు అప్పగించింది. హెచ్‌ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీనివాత్సవకు అదనపు బాధ్యతలు ఇచ్చింది ప్రభుత్వం. హెచ్‌ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్లుగా ఆర్ ఉపేందర్‌రెడ్డి, టీ వెంకన్న, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం రాజిరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఎన్‌వీఎస్‌రెడ్డి నియాకమయ్యారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

## భారత దాడిలో మసూద్ అజర్ కుటుంబం చిన్నాభిన్నం

(మొదటి తరువాయి)

చేసిన ప్రసంగం వీడియో వైరల్ అయింది. 'మే 7న బహవల్‌పూర్‌లో భారత దళాలు మౌలానా మసూద్ అజర్ కుటుంబాన్ని ముక్కలు చేశాయి' అని కాశ్మీరీ ఆవేశంతో పేర్కొన్నాడు.

## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

(మొదటి తరువాయి)

రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధంచి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్టానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# మతమార్పిళ్లు 'మోసపూరితం' అని తేల్చేదెవరు..?

### సుప్రీంకోర్టు సూటి ప్రశ్న
### పలు రాష్ట్రాలకు నోటీసులు



న్యూఢిల్లీ

మత మార్పిళ్లు 'మోసపూరితమై నవి' అని కచ్చితంగా నిర్ధాంచి చెప్పగలిగే వారెవ్వరని ఇందుకు సంబంధించి పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది అశ్వనీ ఉపాధ్యారుని సుప్రీంకోర్టు నిలదీసింది. దీనిపై తమ వివరణ తెలియాలని నాలుగు వారాల గడవునిస్తూ సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా మోసపూరిత మతమార్పిళ్లపై సంపూర్ణ నిషేదం విధించాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో మత మార్పిళ్లకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాల చెల్లుబాటును ప్రశ్నిస్తూ కొన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవారు, న్యాయమూర్తి కె వినోద్ చంద్ర నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. 'మోసపూరిత మత మార్పిళ్ల'ను నిర్ధారించేవారెవ్వరని న్యాయవాది అశ్వనీ ఉపాధ్యారుని ప్రశ్నించింది. ఒకవేళ రెండు విశ్వాసాలకు చెందిన జంట..మతాంతర వివాహం చేసుకుంటే అది మోసపూరితమైన మత మార్పిడిగా నిర్ధాంచేవారెవ్వరని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించారు. మత మార్పిళ్ల చట్టాల చెల్లుబాటును ప్రశ్నించిన ఒక ఎన్‌జిఒ తరపు సీనియర్ న్యాయవాది సిపి సింగ్ వాదనలతో ఈ సందర్భంగా జస్టిస్ బిఆర్ గవారు ఏకీభవించారు. న్యాయస్థానం చట్టాల రాజ్యాంగ బద్ధతను పరిశీలిస్తుందే కానీ, చట్టాలను రూపొందించడానికి కాదని స్పష్టం చేశారు. దీంతో వెనక్కి తగ్గిన న్యాయవాది అశ్వనీ ఉపాధ్యారు తాను తన పిటిషన్‌ను కేవలం ప్రలోభాలకు గురి చేయడం, నకిలీ మత మార్పిళ్లకు వ్యతిరేకంగానే దాఖలు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగంలోని అధికరణ 25 ప్రకారం..ప్రజలందరికీ మతాన్ని ప్రచారం చేసుకునే హక్కు ఉందని, కానీ మోసం లేదా బలవతంగా మతం మార్చరాదని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో జోక్యం చేసుకున్న జస్టిస్ బిఆర్ గవారు మత మార్పిడి మోసపూరితమైనదా? కాదా? అని ఎవరు నిర్ధారిస్తారు అని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్, న్యాయవాది వృందా గ్రోవర్‌తో కలిసి హాజరైన సిపి సింగ్ వాదనలు వినిపిస్తూ..ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, జార?ండ్, కర్ణాటక తదితర రాష్ట్రాలు ఒకదాని తర్వాత ఒకటి మక్కికి మక్కి పద్ధతిలో మోసపూరిత మత మార్పిళ్లకు వ్యతిరేకంగా 'మత స్వేచ్ఛ' పేరిట చట్టాలను తీసుకొచ్చాయని, వాస్తవానికి ఆ చట్టాలల్లో 'స్వేచ్ఛ' అనేది లేదని పేర్కొన్నారు. ఇటీవల ఇదే తరహాలో రాజస్థాన్ కూడా ఒక చట్టాన్ని తీసుకొస్తోందని తెలిపారు. మోసపూరిత మత మార్పిళ్లకు వ్యతిరేకంగా ఆ చట్టాలు తీసుకురావడం లేదని, మత మార్పిళ్లను అడ్డుకోవడమే వాటి లక్ష్యమని పేర్కొన్నారు. మతాంతర వివాహాలు చేసుకున్న వారిని వేధించడానికి, మతపరమైన ఆచారాలను కట్టడి చేయడానికే ఈ చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా అత్యున్నత న్యాయస్థానం ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, జార?ండ్, కర్నాటక తదితర రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. రాష్ట్రాల నుంచి స్పందన వచ్చిన తర్వాత చట్టాల అమలుపై స్టే విధించాలా వద్దా అనే విషయాన్ని పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. సమగ్ర వాదనలు వినిపించేందుకు వీలుగా పిటిషనర్లకు, ప్రతివాదులైన రాష్ట్రాలకు సుప్రీంకోర్టు తగినంత సమయం ఇచ్చింది. జమైత్ ఉలేమా–ఈ–హింద్, సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ సహా పలు సంస్థలు మత మార్పిడి నిరోధక చట్టాలను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేశాయి.

## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు


(మొదటి తరువాయి)




పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను దిల్‌రాజు మంగళవారం విడుదల చేశారు. పోటీ–లో ఎంపికై–న షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు–బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.

## రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు

(మొదటి తరువాయి)



తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

## కొత్త డిస్కంకు ఓకే

(మొదటి తరువాయి)

కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) కేటాయింపులు, ఆస్తులు, బకాయిలు, ఉద్యోగులు, సిబ్బంది విభజన, తదితర అంశాలను సీఎంకు వివరించారు. దీనిపై ఆయన పలు సూచనలు చేశారు. మంత్రివర్గ ఆమోదం తర్వాత కొత్త డిస్కం ఏర్పాటుపై ముందుకు వెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పుడు ఇచ్చిన ప్రణాళికలపై మరోసారి పునరాలోచన చేసి, మరింత సమర్థవంతమైన ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. ఆ తుది ప్రణాళికపై చర్చించాకే మంత్రివర్గ ఆమోదానికి వెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని, విద్యుత్ కేటాయింపులు జరపాలని సూచించారు. సమీక్షలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, టీజీ జెన్‌కో సీఎమ్‌డీ హరీశ్, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి, టీజీ రెడ్కో చైర్మన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

**కరెంటు, ఇతర కేబుల్స్ అండర్‌గ్రౌండ్‌లోనే**

సమీక్ష సందర్భంగా విద్యుత్ అధికారులు గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీనికి సంబంధించిన డీపీఆర్ తయారీ పైనా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ కేబులింగ్‌తో పాటు కోర్ అర్బన్ రీజియన్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్‌మెంట్ చర్యలు చేపట్టాలని చెప్పారు. సబ్ స్టేషన్ కెపాసిటీ కంటే ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ అవసర మైతే అక్కడ సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచుకోవాలనీ, దీనికోసం ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని చెప్పారు. విద్యుత్ కేబుల్స్‌తో పాటే ఇతర కేబుల్స్ కూడా అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను ఉపయోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీనికోసం బెంగుళూరు పాటు ఇతర రాష్ట్రాల్లోని అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని చెప్పారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అండర్‌గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే వచ్చే రెండున్నరేండ్లలో కోర్ అర్బన్ రీజియన్‌లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి అయ్యేలా ప్రణాళికలు ఉండాలని దిశానిర్దేశం చేశారు.

**'సోలార్'ను ప్రోత్సహించండి**

రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఇంధనశాఖ అధికారులు కొండారెడ్డిపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మోడల్ సోలార్ రూఫ్‌టాప్ విలేజ్ పనుల వివరాలను ఆయనకు వివరించారు. ఇందిరా సోలార్ గిరి జల వికాసం ద్వారా రైతులకు సోలార్ పంప్ సెట్లను అందించాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయ పంపుసెట్లకు కంటైనర్ బేస్డ్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలనీ, మహిళా రైతులకు సోలార్ విద్యుత్ అదనపు ఆదాయాన్ని సమకూర్చేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. ప్రభుత్వ స్కూళు ,, జూనియర్, డిగ్రీ కళాశాలు, ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ ఏర్పాట్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పునరుత్పాదక విద్యుత్ తయారీలో వీలైనంత ఎక్కువ పెట్టుబడులను ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు.

## 2025 సెప్టెంబర్ 17, బుధవారం




**మాసం - పక్షం**
భాద్రపద మాసం, కృష్ణ పక్షం
**తిథి**
కృష్ణ ఏకాదశి: సెప్టెంబర్ 17, రాత్రి 12:22 AM - సాయంత్రం 11:39 PM
కృష్ణ ద్వాదశి: సెప్టెంబర్ 17 రాత్రి 11:39 PM - సెప్టెంబర్ 18 రాత్రి 11:24 PM
**నక్షత్రం**
పునర్వసు: సెప్టెంబర్ 16 ఉదయం 6:46 AM - సెప్టెంబర్ 17 ఉదయం 6:26 AM
పుష్య: సెప్టెంబర్ 17 ఉదయం 6:26 AM - సెప్టెంబర్ 18 ఉదయం 6:32 AM
**శుభ సమయాలు**
అమృతకాళం: రాత్రి 12:06 AM - 1:42 AM
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:32 AM - 5:20 AM
**అశుభ సమయాలు**
రాహుకాలం: మధ్యాహ్నం 12:10 PM - 1:41 PM
యమగండం: ఉదయం 7:38 AM - 9:09 AM
గులికా: 10:39 AM - 12:10 PM
వర్జ్యం: మధ్యాహ్నం 2:28 PM - 4:04 PM

# తెలంగాణ విమోచన దినోత్సవం ?

స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు బంధనాలు

1947 ఆగస్టు 15న భారతదేశం స్వేచ్ఛా గాలి పీల్చుకుంది. దేశమంతా ఆనందకళలో మునిగిపోయింది. కానీ, దేశ హృదయంలో ఉన్న హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం-రజాకార్ల పంజాలో అణగారిపోయింది. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ భారతదేశంలో విలీనం కావడం నిరాకరించాడు. "స్వతంత్ర దేశమే" అంటూ మొండిగా నిలిచాడు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం "మా తల్లి భారత్ నుంచి మమ్మల్ని వేరుచేయలేరు" అంటూ గర్జించారు.



### రజాకార్ల దమనకాండ

నిజాం పాలనలో రజాకార్లు చూపిన క్రూరత్వం మానవత్వాన్ని మింగేసింది.
-రైతుల పంటలను బలవంతంగా లాక్కోవడం
-అమాయక యువతిపై అఘాయిత్యాలు
-బతుకమ్మ పండుగను కూడా అవమానకరంగా మార్చడం
-హిందువులను మతమార్చాలని ఒత్తిడి, మారని వారిపై దారుణ హత్యలు

90 రకాల పన్నులు విధించి ప్రజలను దోచుకోవడం బైరాన్‌పల్లిలో 108 మందిని కాల్చి చంపడం, నిర్మల్లో 1000 మందిని ఉరి తీయడం రజాకార్ల దారుణాల చరమాంకం.

### పటేల్ ఆపరేషన్ పోలో

ఈ పరిస్థితులను గమనించిన ఇనుపమనిషి సర్దార్ వల్లభభాయి పటేల్ "హైదరాబాద్ భారతదేశంలో విడదీయరాని భాగం" అని గర్జించారు.
1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో ప్రారంభించింది.
జనరల్ జె.ఎన్. చౌదరి నేతృత్వంలో యుద్ధరంగంలోకి దూసుకెళ్లిన భారత సైన్యం రెండు వైపుల నుంచి దాడి చేసి నిజాం సైన్యాన్ని చిత్తు చేసింది లొంగక తప్పని పరిస్థితి వచ్చిన ఉస్మాన్ అలీ ఖాన్

### చరిత్రలో చెరగని రోజు

1948 సెప్టెంబర్ 17-తెలంగాణ ప్రజలు శ్వాస తీసుకున్న నిజమైన స్వాతంత్ర్య దినం.
అదే రోజు హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయింది. నిజాం-రజాకార్ల దమనకాండకు శాశ్వతంగా తెరపడింది.
తెలంగాణ ప్రజలందరికీ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు ?

### జై తెలంగాణ - జై భారతం!

వ్యాసకర్త
హరీష్ సాగర్
ఎబివిపి నాయకులు

# కేంద్ర మంత్రి కార్యాలయాన్ని సందర్శించిన తెలంగాణ నేతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** న్యూఢిల్లీలోని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రి జయంత్ చౌదరి కార్యాలయాన్ని హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎల్డి నేతలు సెప్టెంబర్ 16న సందర్శించారు. మంత్రివర్యుల పి.ఏ సమర్ పాల్ సింగ్ వారిని సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా కండె రమేష్, రాష్ట్ర కోశాధికారి గిరియాహ్ కుందే, సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు మి. అమృత్ పాల్గొని, పార్టీ బలోపేతం, తెలంగాణలో విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి అంశాలపై చర్చించారు. కేంద్ర స్థాయిలో ఆర్ఎల్డి కార్యకలాపాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# కలిసి నడుద్దాం... రండి కేఎల్ఆర్ పిలుపు

**-జపానీయుల 100 ఏళ్ల ఆరోగ్య రహస్యం ఇదే.**
**-సుఖసంతోషాలకు డబ్బు కాదు - ఆర్యోగం కావాలి: కిచ్చెన్న**



**తుక్కుగూడ, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ కార్యాలయంలో.... కెఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకుల 2 కి. మీ. నడక.ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు వూరికే అనలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉదయం నడక, వ్యాయామంతో వందేళ్ల ఆయుషును సొంత చేసుకోవచ్చని లక్ష్మారెడ్డి తెలిపారు. తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన నాయకులను చూసి మెయిన్ గేట్ వద్దే కారు దిగారు. అందరం కలిసి నడుద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ వేగంగా నడకను ప్రారంభించారు కేఎల్ఆర్. అందరూ కార్లు పక్కన పెట్టి ఆఫీసు వరకు 2.కి.మీ వరకు అడుగులు వేశారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... మనం తిన్న ఆహారం త్వరగా జీర్ణమవటం, మన ఒంట్లో క్యాలరీల కొవ్వును కరిగించుకోవాలంటే ఉదయం - సాయంత్రం వ్యాయామం లేదా నడక ముఖ్యమన్నారు.జపానీయులు 100 ఏళ్లకు పైగా బతకడానికి కారణం ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం అన్నారు.పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల ప్రస్తుత జీవితంలో.. చిన్నారులు సైతం ఒబెసిటీతో బాధపడటం, అనారోగ్యాలకు గురికాకుండా ఉండాలంటే వయస్సుతో సంబంధం లేకుండా ఎక్స్ ర్ సైజులు, వామప్స్ తప్పకుండా ఒక గంట పాటు చేసి... పోషకాహారం తీసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు.

# రాంపూర్‌లో మెగా వైద్య శిబిరం విజయవంతం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో, కీర్తిశేషులు లయన్ కొత్త శంకరయ్య జ్ఞాపకార్థంగా రాంపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ లయన్ డాక్టర్ మహేంద్రకుమార్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు.370 మందికి వైద్య పరీక్షలు, 330 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించగా, 75,000 విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కంటి వైద్య బృందం 150 మందికి పరీక్షలు నిర్వహించింది. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఆదర్శంగా నిలుస్తోందని గవర్నర్ మహేంద్రకుమార్ రెడ్డి ప్రశంసించారు.కార్యక్రమంలో లయన్ డాక్టర్ కోటేశ్వరరావు, చెన్నకిషన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు, వైద్య బృందం, స్థానిక ప్రజలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు రక్షణగా రోడ్ల మరమ్మతులు

**- మహబూబాబాద్ పోలీసుల సేవా కార్యక్రమం**



**మహబూబాబాద్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యూరియా బస్తాలతో ప్రయాణించే రైతులు ప్రమాదాలకు గురవ్వకుండా ఉండేందుకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రోడ్లపై ఏర్పడిన గుంతలు, పక్కన పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.రైతన్న కడుపు నింపే వాడు, అతనికి రక్షణ కల్పించడం మన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. పైలంగా ఇంటికి చేరే రైతన్నకు రహదారి సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# బెజ్జంకి మండలంలో ఎమ్మెల్యే సత్యనారాయణ పర్యటన



**బెజ్జంకి, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం బెజ్జంకి మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇటీవల మరణించిన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన సంగెం రాజేందర్, వెన్నవానిపల్లెకు చెందిన పంజాల రాజవ్వ, తలారీవానిపల్లెకు చెందిన ఎర్ల జ్యోతి కుటుంబాలను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలతో నివాళు లర్పించి, వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యుల నుంచి తెలుసుకున్నారు. ప్రజల బాధలను నేరుగా తెలుసుకోవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, జెల్లా ప్రభాకర్, బైర సంతోష్, పులి సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, మచ్చ కుమార్, మచ్చ రాజేశం, కోరుకంటి రాములు, సందీప్, నవీన్, సాదిక్, ఎ. శ్రీనివాస్, రావుల నర్సయ్య, కనగండ్ల చంద్రయ్య, చిక్కుల అయిలయ్య, శీలం నర్సయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో మత్తు వ్యతిరేక అవగాహన ర్యాలీ

**- యువతకు మార్గదర్శనం**




**పెద్దపల్లి, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాదకద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా ఎం.బి గార్డెన్స్ వరకు సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొంది.ర్యాలీ అనంతరం ఎం.బి గార్డెన్స్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, "మత్తుకు ఎవరూ బానిస కాకూడదు. యువత దేశానికి మార్గదర్శకంగా నిలవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ నినాదంతో మత్తును అరికట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నారు" అని తెలిపారు.
పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన, యువత తల్లిదండ్రులకు గౌరవం కల్పిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొంకూరి అవినాష్, ముత్యాల నరేష్, డిసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరష్, సిఐలు ప్రవీణ్, అనిల్, ఎస్సైలు, ఈర్ల స్వరూప, బొంకూరి శంకర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

# తలకొండపల్లి హైస్కూల్లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

**– విద్యార్థుల ఆరోగ్యానికి లయన్స్ క్లబ్ కృషి**

**తలకొండపల్లి, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తలకొండపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో శుభ్రమైన తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు విజ్ఞప్తి మేరకు ఇమ్మీడియట్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డా. డి. కోటేశ్వరరావు డిస్టిక్ కమ్యూనిటీ గ్రాంట్స్ ద్వారా నిధులు సమకూర్చి ఈ ప్లాంట్‌ను మంజూరు చేశారు.ఈ సందర్భంగా డా. కోటేశ్వరరావు మాట్లాడుతూ, “పరిశుభ్రమైన నీరు తాగడం ప్రతి విద్యార్థి హక్కు. అది అందించడం మన



బాధ్యత” అని పేర్కొన్నారు. లయన్ మోహన్ రెడ్డి చేసిన విజ్ఞప్తిని పరిశీలించి, తలకొండపల్లి హైస్కూల్ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్లాంట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లా గవర్నర్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “పిల్లల్లోని అనేక రుగ్మతలకు కారణం కలుషిత నీరే. లయన్స్ క్లబ్ ఈ సమస్యను గుర్తించి శుభ్రమైన నీటి కోసం చేసిన కృషి అభినందనీయం” అని అన్నారు. మాజీ జిల్లా గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ, “తలకొండపల్లి గ్రామంలో మా క్లబ్ సభ్యులతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇవి ప్రజలకు ఉపయోగపడినప్పుడే మా ప్రయత్నాలకు సార్థకత కలుగుతుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సెక్రటరీ గంప శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరు లింగయ్య, కే. రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, కండె ఓంకారం, జూలూరు రమేష్, పి.ఆర్.ఓ. పాష, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 64 రద్దు డిమాండ్‌తో అచ్చంపేటలో డైలీ వేజ్ వర్కర్ల ఆందోళన

**అచ్చంపేట, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో డైలీ వేజ్ వర్కర్లు తమ వేతన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు. జీవో 64 ద్వారా వేతనాల్లో కోత విధించడం, టైం స్కేల్ అమలు చేయకపోవడం వంటి అంశాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అచ్చంపేట పట్టణంలోని ర్యాలీగా బయలుదేరిన కార్మికులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని క్యాంప్ ఆఫీస్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు గతంలో రూ. 870 వేతనం ఉండేదని, జీవో 64 అమలుతో అది రూ. 390కి తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, అధికారులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు



వినతులు పెట్టినా స్పందన లేకపోవడంతో ఐదు రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగుతోందన్నారు. వర్కర్లు అడిగేది బంగ్లాలు కాదు, గొంతెమ్మ కోరికలు కాదు, కేవలం పొట్టకూటి కోసం తగిన వేతనం మాత్రమేనని పేర్కొన్నారు. నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో టైం స్కేల్ అమలవుతోందని, అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దుర్మార్గాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం పునరాలోచన చేసి జీవోను రద్దు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని సమస్యను మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, జిల్లా అధ్యక్షులు పర్వతాలు, కార్యదర్శి హెూం ప్రకాష్, అంజన్న, పద్మ, సుభద్ర, రాములమ్మ, బాలమ్మ, రాములు, వెంకటేష్, భాస్కర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల గిరి ప్రదక్షణలో కౌన్సిలర్ నిర్మల బాలరాజు



అచ్చంపేట, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్): నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రెండో వార్డు సాయి నగర్ కాలనీకి చెందిన కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు సెప్టెంబర్ 17న ఏడోసారి అరుణాచల గిరి ప్రదక్షణ యాత్రలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అరుణాచలానికి వెళ్లి దేవదర్శనం చేసుకోవడం, మొక్కు చెల్లించడం, సాధువులకు అన్నదానం చేయడం ఆమెకు ఆధ్యాత్మిక పరంగా పరిపాటిగా మారింది.అన్నదానమే అన్నీ దానాలకన్నా శ్రేష్ఠమని, “అన్నం పరబ్రహ్మ స్వరూపం” అని భావిస్తూ సాధువులకు భక్తిపూర్వకంగా అన్నదానం చేయడం ఆమె సేవా తపస్సుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిర్మల బాలరాజుతో పాటు భోగరాజు చంద్రయ్య, సుంకరి సురేష్, సుధా, పాక బాబు, సాగర్, సుంకరి అభిరామ్, భక్తులు, సాధువులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ ఎస్టీ హాస్టల్‌లో వసతి సమస్యలు విద్యార్థుల ఆవేదన



అమ్రాబాద్, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్): అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్ విద్యార్థులు కనీస వసతుల కోసం తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. తాగునీరు లేకపోవడం, ఫ్యాన్లు లేక దోమల బెడద పెరగడం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం, మెనూ ప్రకారం భోజనం అందకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. హాస్టల్లో కోతుల సంచారం కూడా భయాందోళనకు గురిచేస్తోంది.వార్డెన్ అందుబాటులో లేకపోవడం వల్ల సమస్యలు మరింత ముదురుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, హాస్టల్ పరిస్థితిని సమీక్షించి, బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గువ్వల బాలరాజు అచ్చంపేట పర్యటనకు బీజేపీ బైక్ ర్యాలీ ఏర్పాట్లు

**అచ్చంపేట, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు బీజేపీలో చేరిన తర్వాత తొలిసారి సెప్టెంబర్ 17న అచ్చంపేటకు పర్యటన చేయనున్న నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ పిలుపు మేరకు బైక్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించాలని పార్టీ నేతలు నిర్ణయించారు.అమ్రాబాద్ మండల కేంద్రంలో బీజేపీ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోలంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు, ప్రజల పక్షాన పోరాటం చేయడానికి గువ్వల బాలరాజు బీజేపీలో చేరారని, రాబోయే ఎన్నికల్లో అచ్చంపేట నుంచి నరేంద్ర మోడీకి అంకితంగా ఎమ్మెల్యేను



గెలిపించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, ఎలక్షన్ ఇంచార్జి బల్మూరు జానకి, జిల్లా కార్యదర్శి వరికుప్పల అంజి, నాయకులు గోలి రాజు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రామోజీ, నోముల చంద్రయ్య గౌడ్, నోముల శంకర్ గౌడ్, రాములు, రామకృష్ణ, అశోక్, బాలకృష్ణ, ప్రసాద్, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, శంకర్, డీజే రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ రహదారి గుంతల మయం

**– ప్రయాణికుల తీవ్ర అవస్థలు**



**తెలకపల్లి, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలకపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీప రహదారి గుంతల మయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. శ్రీశైలం ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో రోజూ వందలాది మంది ప్రయాణికులు రద్దీగా ప్రయాణిస్తున్నారు. గత కొన్ని నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారి పూర్తిగా దెబ్బతింది. రోడ్లపై ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులకు ప్రమాదాల కారణమవుతున్నాయి.ప్రతిరోజూ ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడిపోవడం, వాహనాలు దెబ్బతినడం, ప్రయాణికులు గాయపడడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రివేళల్లో వీధి దీపాల లేమితో ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. “ఏ ప్రభుత్వం వచ్చినా గుంతల సమస్యకు పరిష్కారం చూపడం లేదేంటి?” అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రీన్ బోర్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**తెలకపల్లి, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలకపల్లి టౌన్‌లోని సిపిఎస్ స్కూల్ ప్రాంగణంలో సెప్టెంబర్ 16న ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలోని ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు గ్రీన్ బోర్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, హై స్కూల్ హెచ్‌ఎం శోభన్ బాబు, ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు పాల్గొన్నారు. విద్యార్థులు గ్రీన్ బోర్డులు అందుకున్న అనంతరం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు, పాఠశాలల్లో బోధన సౌలభ్యం కల్పించేందుకు ఈ గ్రీన్ బోర్డు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పాదయాత్రలో సమస్యలపై హామీ ఇచ్చిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




**ఆల్విన్ కాలనీ, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీల్లో సెప్టెంబర్ 16న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. డ్రైనేజీ, పారిశుద్య సమస్యలపై ప్రజలు చేసిన విజ్ఞప్తిని పరిశీలించి, త్వరలోనే పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన బడ్జెట్ కోసం అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్తను రోడ్లపై వేయకుండా, ఆటోలలో వేయాలని ప్రజలకు సూచించారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జి.రవి, భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దూళికట్టలో గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్

**ఎలిగేడు, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల గ్రామీణ స్థాయి క్రికెట్ క్రీడాకారుల కోసం టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సెప్టెంబర్ 20న ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలో నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు రంగు శ్యాము గౌడ్, విష్ణు, మనోజ్ తెలిపారు.ఈ టోర్నీలో పాల్గొనదలచిన జట్లు సెప్టెంబర్ 19న రూ.1000 చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలి. ఆధార్ కార్డు వివరాలు తప్పనిసరిగా సమర్పించాలని నిర్వాహకులు సూచించారు. పర్రె బ్యాట్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.విజేత జట్టుకు 20,000, రన్నర్‌కి 10,000 నగదు బహుమతులు అందించనున్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7893631921, 9794034846, 8897666069 నెంబర్లను సంప్రదించవచ్చు.

# దొర ఏందిరో... నీ దొరతనం ఏందిరో... కమ్యూనిస్టు భావం

- నిజాం రాచరిక పాలన రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతంరంగు పుయ్యవద్దు.........
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**కందుకూర్,సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు సభ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కందుకూరు మండలం టంకరి రామ్ రెడ్డి గార్డెన్ లో వార్షికోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు అధ్యక్షతగా కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువు లాంటి దోపిడీ దారులకు కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. మాతృభాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు దిక్కర




స్వరం లిబాంచన్ దొర కాల్మొక్త అన్న వ్యక్తి మనిషి దొర ఏందీ రో నీ దొరతనం ఏందిరో అంటూ బంధువులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమిది. హైదరాబాద్ సంస్థానం రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు జాగీర్ దారులు, భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాముకు మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం మహిళలను వస్త్రాలుగా లేకుండా ఊరేగింపులుగా చేయడం, బతుకమ్మలు ఆడించడం,మానభంగాలు చేయడం వంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందారులు జాగీర్దారులు, దేశముకులలో హిందువులు ఉన్నారు. ముస్లింలు ఉన్నారు. ఇదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాలలో ఎటువంటి మార్పు లేదు తెలంగాణ భూస్వామ్యం ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాదిమంది ఉన్నారు. ఇందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు. ఈరోజు ఈ పోరాటం తోటి ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని మత ఉన్మాదంగా మతోన్మాదంగా హిందూ ముస్లిం చరిత్రగా చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఇదే బిజెపి ఆర్ఎస్ఎస్ ఈనాడు స్వతంత్ర ఉద్యమంలో కూడా పాల్గొనలేదు, తెలంగాణ సాయుధ పోరాటం లో ఆర్ఎస్ఎస్ ఊసే లేదు దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాలని ప్రజలు నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ దత్తు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య మహేశ్వరం మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్, సభలో ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి బ్రహ్మాచారి, రవి, అంజి, శివ రాకేష్ రమేష్ సుగుణమ్మ దేవమ్మ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు కొమగల రాజు సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి


# ఘనంగా బోధనోపకరణాల మేళా

- జిల్లా స్థాయికి 10 మంది ఎంపిక




**కరీంనగర్,సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం కరీంనగర్ రూరల్ మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాలల బోధన అభ్యాసన ఉపకరణాల ప్రదర్శన పోటీలు నగునూరులోని ప్రాథమిక పాఠశాల వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి అధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై ఉపకరణాల ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ బోధనోపకరణాల వినియోగం ద్వారా విద్యార్థులు సులభంగా, అర్థవంతంగా నేర్చుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఏకాగ్రత పెరిగి, గుణాత్మక విద్య అందుతుందని మండల విద్యాధికారి రవీందర్ అభిప్రాయపడ్డారు. చదువులో వెనుకబడిన విద్యార్థులు కూడా బోధనకు ఆకర్షితులై క్లిష్టమైన విషయాలను సులభంగా అర్థం చేసుకుంటారని తెలిపారు. ఈ మేళాలో దాదాపు 200కు పైగా బోధనోపకరణాలు ప్రదర్శించగా, వాటిలో ఉత్తమంగా నిలిచిన 10 ప్రదర్శనలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన ఉపాధ్యాయుల వినూత్న ఆవిష్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని అధికారులు ప్రశంసించారు. ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ, వారిని ప్రోత్సహించారు.
‘

# శాతవాహన డిగ్రీ ఇన్స్టంట్ పరీక్షలు నేడు




**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శాతవాహన విశ్వవిద్యాలయం డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం ఇన్స్టంట్ పరీక్షలు నేడు నిర్వహించనుంది. 5వ సెమిస్టర్ పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాలలో జరుగుతాయి. 6వ సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు చైతన్య డిగ్రీ కళాశాల, కరీంనగర్‌లో జరుగుతాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 30 నిమిషాల ముందుగా కేంద్రానికి చేరుకోవాలని పరీక్షల నియంత్రణ అధికారి డి. సురేష్ కుమార్ సూచించారు.

# ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూ సమస్యలపై సమీక్ష సమావేశం



**హైదరాబాద్ సెప్టెంబర్ 16.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూ సమస్యల సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , దేవాదాయ శాఖ మరియు అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ , రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మరియు అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.

# గంగపుత్రులు జీవనోపాధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుంది మాజీ మంత్రి

బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**తుక్కుగూడ,సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల చెరువు ఘాట్లను దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగల సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిబి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ : - బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దని గుర్తుచేశారు.ఒకప్పుడు చెరువులు మురికి కుప్పాలుగా ఉండేవి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ, ఎస్ ఎన్ డి పి నాలాల్ నిర్మించి, పూడికతీతల ద్వారా చెరువులు అతి సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి కోసం ప్రభుత్వం చెరువుల్లో చేపలు విడిచేవారని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లుగా ఒక్క చెరువులో కూడా చేపలు విడలేదని మండిపడ్డారు.గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు.
విజన్ ఉన్న నాయకుడైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ - బోనాల పండుగల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేవారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం డిసిపి అడిషనల్ సత్యనారాయణని సన్మానించిన చాకలి యాదయ్య



**మహేశ్వరం,సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో.. డివి సత్యనారాయణ అడిషనల్ డిసిపి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య.

# కందుకూర్ నూతన పిఎసిఎస్ చైర్మన్ ని సన్మానించిన సిహెచ్ యాదయ్య



**మహేశ్వరం,సెప్టెంబర్ 16(నీలగిరి ఏక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఆదేశాల మేరకు.. కందుకూర్ మండల లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిఎసిఎస్ సత్తినేని వెంకటరామిరెడ్డిని చల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య.. యొక్క కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మానకొండూర్ బీసీ హాస్టల్‌లో మరుగుదొడ్ల కొరత

విద్యార్థుల ఆవేదన



**మానకొండూర్, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మానకొండూర్ బీసీ బాయ్స్ హాస్టల్‌లో 180 మంది విద్యార్థులు ఉంటున్నా, కేవలం నాలుగు మాత్రమే మరుగుదొడ్లు పనిచేస్తుండటం తీవ్ర సమస్యగా మారింది. ముగ్గురు వార్డెన్లు ఉన్నా, హాస్టల్‌లో కనీస వసతులు లేకపోవడం విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతోంది. ఈ అంశంపై సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ, “బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. కలెక్టర్ కి ఫిర్యాదు చేసినా, బీసీ డీడీ బాధ్యత రహితంగా స్పందించారు” అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించి, మరుగుదొడ్లను మరమ్మతు చేయడంతో పాటు, కొత్తవి నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ డీడీ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నగర నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మాక్సివిజన్ 13వ కేంద్రం కొంపల్లిలో ప్రారంభం దేశవ్యాప్తంగా 65వ ఆసుపత్రి






**కొంపల్లి, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నేత్ర వైద్య రంగంలో ప్రఖ్యాత సంస్థ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్, హైదరాబాద్‌లో తమ 13వ మరియు దేశవ్యాప్తంగా 65వ ఆసుపత్రిని ప్రారంభించింది .7,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ కేంద్రం అత్యాధునిక సాంకేతికత, నిపుణుల సేవలతో కంటి సంరక్షణకు అంకితంగా పనిచేస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణ రాజు, మాక్సివిజన్ వ్యవస్థాపకుడు డా. కాసు ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ ఆసుపత్రిలో కంటిశుక్లం, లాసిక్, రెటీనా, గ్లాకోమా, పిల్లల కంటి వైద్యం, కార్నియల్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఆక్యులోప్లాస్టీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. కొంపల్లి కేంద్రం ఎన్.హెచ్ 44, ఔటర్ రింగ్ రోడ్ ద్వారా అద్భుత కనెక్టివిటీ కలిగి ఉండి, సుచిత్ర, దూలపల్లి, బోలారం, జీడిమెట్ల వంటి ప్రాంతాలకు సేవలందించనుంది. అక్టోబర్ 31 వరకు ఉచిత సంప్రదింపులు, నగదు శస్త్రచికిత్సలపై 15 శాతం తగ్గింపు అందిస్తోంది. మాక్సివిజన్ లక్ష్యం ప్రతి 5 కి.మీ. పరిధిలో ఒక కంటి ఆసుపత్రి అందుబాటులో ఉండేలా విస్తరణ. నాణ్యత, ఖచ్చితత్వం, కారుణ్యంతో కూడిన సేవల ద్వారా దేశవ్యాప్తంగా కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే సంస్థ ధ్యేయం అని డా. ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతు చేయండి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం



**మానకొండూర్, సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మానకొండూర్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన రోడ్ల పరిస్థితి, అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. వర్షాలు, వరదల వల్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, మండలాల వారీగా కార్యాచరణ రూపొందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం వద్దకు ప్రతిపాదనలు పంపిన విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ రహమాన్, డెప్యూటీ ఈఈలు మంజులాభార్గవి, రవి ప్రసాద్, ఏఈలు సురేందర్ రెడ్డి, ప్రవీణ్, మల్లేశం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి–మాల్యాల రోడ్డు మంజూరుపై కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు



**రామడుగు, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చొప్పదండి నుండి మాల్యాల వరకు రాగంపేట్, గోపాలరావుపెట్, బురుగుపల్లి, తక్కలపల్లి గ్రామాలను కలుపుతూ డబుల్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 50 కోట్ల సీఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయడం పట్ల గోపాలరావుపెట్ గ్రామంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేసి, బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, రోడ్డు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ తీసుకుని కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీకి విన్నవించడంతో వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. తెలంగాణకు 188 కోట్ల నిధులు అందగా, చొప్పదండి నియోజకవర్గానికి 50 కోట్ల నిధులు రావడం అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధికి బండి సంజయ్ నిత్యం కృషి చేస్తున్నారని, నరేంద్రమోదీ ప్రభుత్వంతోనే రోడ్ల అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు మంజూరుపై గ్రామస్థులు, వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు జాతరగొండ ఐలయ్య, కళ్లెం శివ, కార్యదర్శి గుంట అశోక్, దళిత మోర్చా అధ్యక్షుడు సంటి జితేందర్, యువ మోర్చా అధ్యక్షుడు దురుశెట్టి రమేష్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, బద్దం లక్ష్మారెడ్డి, మునిగంటి శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, మందపెల్లి అరుణ్, వేముల దామోదర్, బండి శేఖర్, ఉత్తేమ్ కనుకరాజు, మంద రాజశేఖర్, పొన్నం అభిషేక్, బుర్ర శ్రీధర్, దైవాల తిరుపతి గౌడ్, ఎగుర్ల ఎల్లయ్య, లింగంపెల్లి శ్రీనివాస్, మేకల నాగరాజు, సత్తు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**దేవరకొండ,సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఎమ్మెల్యే బాలు నాయక్ హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేసి, శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు,గత ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఆయన చూపిన కృషి, ప్రతి కార్యకర్తకు అందించిన భరోసా కాంగ్రెస్ పార్టీకి మరింత శక్తినిచ్చాయి అని అన్నారు.పాదయాత్రల నుండి ప్రజా సమస్యల దాకా ప్రతి ఉద్యమంలో వారి పోరాట పటిమను కనబరిచిన తీరు స్ఫూర్తిదాయకమని,ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో,మీ మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నమ్మకం ఉంది అని అన్నారు.

## కుబ్య తండాలో అభివృద్ధి కార్యక్రమాలు

స్కూల్‌ను దత్తత తీసుకున్న బట్టు కిషన్ రెడ్డి



**మాడుగుల, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలంలోని కుబ్య తండాలో స్కూల్ మోటర్ బోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి పాల్గొని 30 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా మాడుగుల ఎంఈఓ సర్దార్ నాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం సుదర్శన్, హెచ్‌ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విష్ణు, రాకేష్, రమేష్, భాష నాయక్, రవి, రఘు, గోపాల్, కోటి, పకీర తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో బట్టు కిషన్ రెడ్డి కుబ్య తండా స్కూల్‌ను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించగా, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు సూదిని కొండల్ రెడ్డి చేసిన సేవలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ప్రజలు ఆకాంక్షించారు.
‘

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిని ముట్టడించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కమాన్పూర్ మండలంలోని పెంచికల్పేట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శ్రీపాద రావు, మంత్రి శ్రీధర్ బాబు పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మంథని కాంగ్రెస్ నాయకులు ఆయన ఇంటిని ముట్టడించారు. అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ, అంబేద్కర్, శ్రీపాద రావు విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కుడుదుల వెంకన్న, కొత్త శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, కొండ శంకర్, ఆరెల్లి కిరణ్ తదితరులు పాల్గొని పుట్ట మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శ్రీపాద రావు, శ్రీధర్ బాబు మంథని అభివృద్ధికి కృషి చేసిన నేతలని, వారి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వామనరావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణలో నిజాలు బయటపడతాయని, మధు భయంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు.


## సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని బీజేపీ డిమాండ్



**సిరిసిల్ల, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ విమోచన దినోత్సవంగా సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిజాం నియంతృత్వాన్ని ఎదుర్కొన్న తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తించి ఈ దినాన్ని అధికారికంగా జరపాల్సిన అవసరం ఉందన్నారు. 1948 సెప్టెంబర్ 17న ‘ఆపరేషన్ పోలో’ ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం ద్వారా తెలంగాణకు స్వాతంత్ర్యం లభించిందని గుర్తుచేశారు. మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు ఈ దినాన్ని అధికారికంగా జరుపుతున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం పక్కదారి పట్టించే విధంగా ‘జాతీయ సమైక్యతా దినోత్సవం’, ‘ప్రజా పాలన దినోత్సవం’గా నిర్వహించడం సరికాదన్నారు. బీజేపీ 1998 నుండి ఈ దినాన్ని అధికారికంగా జరపాలని పోరాటం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం 2022 నుండి సెప్టెంబర్ 17ను ‘తెలంగాణ విమోచన దినోత్సవం’గా నిర్వహిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి ఈ దినాన్ని అధికారికంగా జరపాలని కోరారు. ఈ సమావేశంలో ఆడెపు రవీందర్, పొన్నాల తిరుపతిరెడ్డి, బర్కం లక్ష్మి, రాగుల రాజిరెడ్డి, కర్నే హరీష, కాసుగంటి రాజు రావు, భాగయ్య, నాగుల శ్రీనివాస్, దుమాల శ్రీకాంత్, కోడె రమేష్, లకుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా విషయంలో రైతులను తప్పుదోవ పట్టించొద్దు

– వొడితల ప్రణవ్



**హుజురాబాద్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యూరియా కొరతపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదమని, యూరియా సరఫరా బాధ్యత కేంద్రానిదేనని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు అర్థరహితమని, ఆంధ్రప్రదేశ్‌లోనూ యూరియా కొరత ఉందని గుర్తుచేశారు. హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో ?54.31 లక్షల విలువైన 147 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ యూరియా అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నాయని, కాంగ్రెస్ మాత్రం రైతుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా చూస్తుందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్రానికి లేఖలు రాసి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెప్పించామని తెలిపారు.

**ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి**

మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వర్ రావు జయంతిని హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ క్రాస్ రోడ్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వొడితల ప్రణవ్, తాత ఆశయాలను కొనసాగిస్తూ విద్య, ఉద్యోగ కల్పనలో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. జయంతి వేడుకల్లో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఓజోన్ పరిరక్షణపై అవగాహన

మానేరు పర్యావరణ సమితి కార్యక్రమం



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు తోట లక్ష్మణ రావు మాట్లాడుతూ, ఓజోన్ వాయువు భూమికి 15 కిలోమీటర్ల ఎత్తులో రక్షణ కవచంగా పనిచేస్తుందని, ఏసీలు, వాహనాల నుండి వెలువడే నైట్రోజన్ ఆక్సైడ్ వాయువులు ఓజోన్‌ను నాశనం చేస్తున్నాయని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సామ నారాయణ మాట్లాడుతూ, పెరిగిన వాహనాల రద్దీ ఓజోన్‌కు హానికరమని, ఎలక్ట్రిక్ వాహనాలు, సైకిళ్ల వినియోగం ద్వారా పరిరక్షణ సాధ్యమని సూచించారు. కార్యక్రమంలో గంజి స్వరాజ్య బాబు, పెద్ది లక్ష్మీనారాయణ, పాత వెంకటనర్సయ్య, కొంతం కృష్ణమూర్తి, కట్కూరి సుధాకర్, బొడ్ల లక్ష్మీనారాయణ, చింతల సత్యనారాయణ, కైలాస నవీన్ తదితరులు పాల్గొన్నారు.
‘

## కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని మంత్రి వివేక్ హామీ



**చెన్నూరు, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోటపల్లి మండలానికి చెందిన గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, వారి సమస్యలు, అభివృద్ధి అంశాలను శ్రద్ధగా విని తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో శక్తివంతమైన పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తుందని తెలిపారు.

## అంధ విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

– సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా సంగీత పరికరాల పంపిణీ



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగీత శిక్షణ పొందిన అంధ విద్యార్థులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను అందజేశారు. విద్యార్థులు పాడిన పాటలతో రూపొందించిన సీడీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో క్వీన్ బ్యూటీ అకాడమీ శిక్షణ శిబిరాలకు జ్యోతి ప్రజ్వలన




**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శాతవాహన వాసవి క్లబ్ సహకారంతో క్వీన్ బ్యూటీ అకాడమీ, ఫ్యాషన్ స్టూడియో ఆధ్వర్యంలో కరీంనగర్ వైశ్యభవన్‌లో నేటి నుండి శనివారం వరకు శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి శాతవాహన వాసవి క్లబ్ అధ్యక్షులు ఎలగందుల మునిందర్, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ వెంకటేశం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ అమితా రావు మాట్లాడుతూ, ఆధునిక బ్యూటీ ఆర్ట్స్, క్రాఫ్ట్ వర్క్‌షాప్ ద్వారా యువతకు సృజనాత్మకతతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పాఠశాలల పర్యవేక్షణ

**– విద్యా ప్రమాణాలపై సమీక్ష**



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ డైరెక్టర్ గాజర్ల రమేష్ కరీంనగర్ జిల్లాలోని రేణిగుంట, చిగురుమామిడి, ఆర్కే కాలనీ, తిమ్మాపూర్, ఎల్ఎండి కాలనీ, ముల్కనూర్ పాఠశాలలను సందర్శించారు. అనంతరం డైట్ కళాశాల తిమ్మాపూర్‌లో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యుడైస్ గ్యాప్, ప్రీ ప్రైమరీ పాఠశాలలు, కంప్యూటర్ల పనితీరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, పేరెంట్ టీచర్ మీటింగ్స్, ల్యాబ్ ఎన్రోల్మెంట్లు, పిఎంసి, పెండింగ్ బడ్జెట్, లర్నింగ్ అవుట్ కమ్స్ తదితర అంశాలపై సమీక్షించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ ముండయ్య, సెక్టోరల్ అధికారులు అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపా రాణి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ విముక్తి దినం, మోడీ జన్మదినం రెండూ ఒకే రోజు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిజాం పాలన నుంచి విముక్తి పొందిన రోజు అని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. అదే రోజు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మోడీ నాయకత్వంలో గుజరాత్ అభివృద్ధి చెందిందని, ప్రపంచ పటంలో భారతదేశ గౌరవం పెరిగిందని ఈటెల రాజేందర్ అన్నారు. పేద దేశంగా ముద్రపడ్డ భారత్, మోడీ నేతృత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో మోడీ ఆరోగ్యంగా ఉండి దేశాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# శిశు సంరక్షణ కేంద్రాల్లో సౌకర్యాలపై సమీక్ష

**అదనపు కలెక్టర్ అశ్విని వాకాడే పరిశీలన**



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహిళా–శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని శిశు సంరక్షణ కేంద్రాలను జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ చైర్‌పర్సన్ హోదాలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీమతి అశ్విని వాకాడే తానాజీ పరిశీలించారు. కమిటీ సభ్యులతో కలిసి వెంకట్ ఫౌండేషన్, బాల గోకులం, సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్, ఓపెన్ షెల్టర్ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను నిశితంగా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అర్బన్ శ్రీమతి సబితా కుమారి, డిసిపిఓ పర్వీన్, జిల్లా తనిఖీ కమిటీ సభ్యులు, డిసిపియు సిబ్బంది పి. శాంత, తిరుపతి, తేజస్విని, రమేష్ తదితరులు పాల్గొన్నారు. పిల్లల సంక్షేమం కోసం కేంద్రాల్లో మరింత మెరుగైన వాతావరణం కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# రామడుగులో టిఎల్ఎం మేళా ప్రారంభం

**– బోధనలో నూతన దృక్పథం**



**రామడుగు, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి (టిఎల్ఎం) మేలా రామడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రంగనాథ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, టిఎల్ఎం విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించే సాధనమని, ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో దీన్ని వినియోగించాలని సూచించారు. ఎస్‌జిటియు జిల్లా అధ్యక్షుడు ఊకంటి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి సంవత్సరం మండల స్థాయిలో టిఎల్ఎం మేళాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తమ టిఎల్ఎం సామాగ్రిని ప్రదర్శించగా, స్థానిక ప్రముఖులు సందర్శించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజా, రాజమౌళి, ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా కేటీఆర్ కి లేదు

**బీజేపీ నేత తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తట్టుకోలేక పరువు నష్టం కేసులు వేస్తున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ క్షేత్రస్థాయి దిగ్విజయ నేత అని, రాజకీయంగా కేటీఆర్‌తో పోల్చలేనిదని అన్నారు. వాస్తవాలను బహిర్గతం చేస్తే కేటీఆర్ జీర్ణించుకోలేక పరువు నష్టం కేసులు వేస్తున్నారని, గతంలో వేసిన కేసులు కోర్టులో నిలబడలేదని, తాజా కేసు కూడా అలాగే నీరుగారి పోతుందని పేర్కొన్నారు. కేటీఆర్ అధికార అహంకారంతో పలువురిని దుర్భాషలాడారని, బండి సంజయ్ మాత్రం బెదిరింపులకు భయపడకుండా దీటుగా బదులిస్తారని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

# కేజీబీవీ ఉపాధ్యాయినిల సమస్యల పరిష్కారానికి తపస్ డిమాండ్

**– అంబటి వేణుకుమార్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ రాష్ట్ర కార్యదర్శి అంబటి వేణుకుమార్ పలు కీలక డిమాండ్లు ప్రభుత్వానికి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీ మేరకు కేజీబీవీ ఉపాధ్యాయినిలకు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయాలని, కేర్ టేకర్లను నియమించి రాత్రిపూట విధుల నుంచి ఉపాధ్యాయినిలకు మినహాయింపు కల్పించాలని, ఐచ్ఛిక సెలవులను అనుమతించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్ధతిలో వేతనాలు చెల్లించాలని కోరారు.
కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, సహాధ్యక్షులు కట్కూరి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు దూడం సాంబయ్య, గట్టు కుమారస్వామి, బైరి సురేష్, తిరుపతిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విజేతలకు సమతా ఫౌండేషన్ ఘన సన్మానం



**రామగుండం, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎన్టిపిసి విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు కరాటే బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ 2025లో పతకాలు సాధించడంతో యుపిఎస్ దుర్గయ్యపల్లి పాఠశాలలో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమతా ఫౌండేషన్ చైర్మన్ దంపతులు దుర్గం ప్రమీల, నగేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మల్లేపల్లి మంజునాథ్, శ్రీవల్లి, ఇతర విజేతలను శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. కోచ్ బోయపోతు రాము మాస్టర్, మాస్టర్ సురేష్, రాముల శిక్షణతో విద్యార్థులు జాతీయ స్థాయిలో కీర్తించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జిల్లా నాయకులు కుమ్మరి యువరాజ్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపు**



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని, ప్రతి పోలింగ్ బూత్ వద్ద జాతీయ జెండా ఎగరవేయాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణ సమాజం మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల దాష్టికం నుంచి విముక్తి కోసం ఏడాది పాటు పోరాడిందని, 1948 సెప్టెంబర్ 17న నిజాం లొంగిపోవడంతో తెలంగాణకు నిజమైన స్వాతంత్రం లభించిందన్నారు. రజాకర్ వారసుల పార్టీ ఎంఐఎం అడుగులకు తలొగ్గిన నాటి టీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అధికారికంగా తెలంగాణ విమోచన వేడుకలు జరుగుతున్నాయని, బీజేపీ కూడా ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు.

# హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో వోడితల ప్రణవ్‌ను కలిసిన న్యాయవాదులు



**హుజురాబాద్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాలకు చెందిన 30 మంది న్యాయవాదులు ఈరోజు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్‌ను కలిసి జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి మెమోరాండం అందజేశారు. వినతిని స్వీకరించిన వోడితల ప్రణవ్, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కోర్టు ఏర్పాటు కోసం కృషి చేస్తానని న్యాయవాదులకు హామీ ఇచ్చారు. మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అవసరాన్ని న్యాయవాదులు ఉమ్మడిగా వివరించారు. ఈ కార్యక్రమంలో మోలుగూరి సదయ్య, ఏ. బూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, ముంజల విజయ్, పింగిలి రమేష్, సుకన్య, శ్రీరామ్ శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, అప్పని రాజు, పిట్టల రాజేష్, మోరే కళ్యాణ్, గుండ వరప్రసాద్, నవీన్ కుమార్, మారపల్లి శ్రీధర్, దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి టీఎల్ఎం మేళా ఘనంగా ప్రారంభం



**వనపర్తి,సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈరోజు జిల్లాస్థాయి టీఎల్ఎం మేళాలను జిల్లా విద్యాధికారి అబ్దుల్ గాని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రతిభ, సృజనాత్మకత ద్వారా విద్యార్థులలో ఆసక్తి పెంపొందుతుందని తెలిపారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రతి మండలానికి పది మంది చొప్పున మొత్తం 150 మంది ఉపాధ్యాయులు ఈ మేళాలో తమ ప్రదర్శనలను ఉంచారు. ప్రదర్శనలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నారు. ప్రతి సబ్జెక్ట్ నుండి ఇద్దరు చొప్పున మొత్తం ఎనిమిది మంది ఉపాధ్యాయుల పేర్లను రాష్ట్రానికి పంపనున్నట్లు డీఈఓ అబ్దుల్ గాని వెల్లడించారు.

# పోలీసుల అత్యుత్సాహంతో ఆందోళన: శ్రీరామ్



**వనపర్తి,సెప్టెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి పట్టణ పోలీసుల అత్యుత్సాహం వల్ల కార్మికులు ఆందోళన చెందారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ హైదరాబాదులో ఎలాంటి ఆందోళనకు పిలుపు లేనప్పటికీ అత్యుత్సాహంతో వనపర్తి జిల్లా జనరల్ ఆస్పత్రి లో విధుల్లో ఉన్న ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు నరసింహ రాజేష్ కుమార్ బాలకృష్ణ శ్రీకాంత్, కార్మికులను అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్కుతరలించాలన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళనకు గురయ్యారన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్య తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆందోళన పిలుపు ఉన్నప్పుడు కనీసం ఉన్నత స్థాయి నాయకులతో సమాచారం కన్ఫామ్ చేసుకోవాలని సూచించారు.

# అవోపా ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఇంజనీర్ దినోత్సవం



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఆవోప ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆవోపా సలహాదారు గంజి స్వరాజ్ బాబు మాట్లాడుతూ, ఇంజనీర్ల సేవల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి పుంజుకుంటుందని, వారి కృషి వెలకట్టలేనిదని ప్రశంసించారు. పట్టణ అధ్యక్షులు నలుమాసు సుదర్శన్ మాట్లాడుతూ, విశ్వేశ్వరయ్య జీవన విధానం ప్రతి భారతీయుడికి ఆదర్శమని, దేశభక్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 12 మంది ఇంజనీర్లను సన్మానించారు. ముఖ్యంగా శ్రీనివాసరావు గుప్త, బాల ప్రసాద్, తంగడపల్లి రమేష్, నలుమాచు అఖిల, కొండూరి వరుణ్, దోమకుంట్ల శ్రీనివాస్, పెద్ది ప్రమోద్ కుమార్, కొంతం కృష్ణమూర్తి, రాచర్ల వసంతం తదితరులు సత్కారం పొందారు. కార్యక్రమంలో పుల్లూరు రవీందర్ విశ్వేశ్వరయ్య జీవిత చరిత్రను వివరించారు. కమిటీ కన్వీనర్లుగా బీవీ ప్రవీణ్ కుమార్, అయిత యోగేంద్ర ప్రసాద్ వ్యవహరించారు. ఆవోపా జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, పివి రామకృష్ణ, కట్కూరి సుధాకర్, వల్లాల సత్యనారాయణ, కట్కూరి చంద్రశేఖర్, నలుమాచు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన

## అనుముల మండల వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

**పెద్దవూర, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చలకుర్తి గ్రామానికి చెందిన బూరుగు సైదులును హైదరాబాదులోని ఎం ఎం జె క్యాన్సర్ హాస్పటల్లో పరామర్శించిన అనుముల మార్కెట్ కమిటీ చైర్మన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైకాని లక్ష్మయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ నడ్డి శంకర్ డీసీసీ జనరల్ సెక్రటరీ పాతనబోయిన సంతోష్ కుమార్ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు పగిళ్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - మాధవరం కాంతారావు.



**కూకట్పల్లి , సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ 115 డివిజన్లో నిర్వహించబోయే సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్ శ్రీ మాధవరం కాంతారావు గారు పిలుపునిచ్చారు. డివిజన్ భాజపా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటైన సన్నాహక సమావేశంలో కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు టి-బిజెపి హైకమాండ్ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలని.. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగుర వేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగా డివిజన్ వారిగా మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3k మారథాన్ మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో రన్ ఏర్పాటు చేయడమైనది అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను కూడా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘురాం, భగవంత్ రెడ్డి, రాము, గోపి, వెంకటరమణ, శేఖర్ , రమణమూర్తి, జగదీష్, సీతారాం, సూరి బాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న.. ఎమ్మెల్యే.

## -ఇన్స్పైర్- ఇగ్నైట్ ప్రోగ్రాం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట.

## -ఉత్తమ క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలి.. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

**కల్లూరు, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖమ్మం జిల్లా, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ - ఇగ్నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ పాఠశాలలు, మరియు ప్రైవేట్ పాఠశాలతో కలిసి ఇన్ స్పైర్ & ఇగ్ నైట్ మోటివేషన్ క్లాస్ లు నిర్వహించారు. కల్లూరు పట్టణంలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో లో అన్ని ప్రైవేట్ పాఠశాల లు మరియు ప్రభుత్వ పాఠశాల లతో కలిసి నిర్వహించిన మోటివేషనల్ స్పీచ్ క్లాస్సేస్ కు అనూహ్య స్పందన వెల్లువెత్తుతుంది. విద్యార్థినీ, విద్యార్థులకు



చదువు, అమ్మ, నాన్న, జీవిత నడవడిక, భవిష్యత్తు గురించి జరుగుతున్న మోటివేషన్ క్లాస్ లు.

చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు, స్టూడెంట్స్ కు మోటివేషనల్ క్లాస్ ల ద్వారా మంచి చక్కని మార్గం, చెడు అలవాటులకు దూరం గా ఉండాలి అని, మంచి ప్రవర్తన, చదువు, జీవిత మార్గం గురించి బోధించడం జరిగింది. ఈ మోటివేషన్ క్లాస్ తో మా కుటుంబ కష్టాలు, మా తల్లి తండ్రులు గొప్ప తనం, చదువు ఎంత గొప్పదో అని నేర్చుకున్నాము అని, స్వయంగా విద్యార్థిని లు తెలుపుతూ.. భవిష్యత్ లో ఎంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థితిలో ఉంటాము అని, పాఠశాల ఉపాధ్యాయులకు, ఎమ్మెల్యే మట్టా దయానంద్ కి కృతజ్ఞతలు తెలిపారు. చదువుకునే ప్రతి బిడ్డ కు కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే మా ఆశా స్వచ్ఛంద సంస్థ తరుపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి అని వారు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర చరిత్ర లో ఎక్కడ లేని విదంగా గా చిన్నారుల భవిష్యత్ గురించి అలోచించి ఇన్ స్పైర్ & ఇగ్ నైట్ టీమ్ తో కలిసి ఓ మంచి గొప్ప మోటివేషన్ క్లాస్ లు నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు మరియు మేధావులు, ప్రజలు నుండి ఎమ్మెల్యే దంపతులకు ప్రశంసలు వెల్లువెత్తాయి. సత్తుపల్లి చరిత్రలో నే సత్తుపల్లి నియోజకవర్గం లో 30,000 మంది విద్యార్థిని, విద్యార్థులకు, స్టూడెంట్స్ ను కలిపి మోటివేషన్ క్లాస్ లు నిర్వహించిన ఏకైక ఎమ్మెల్యేగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, పసుమర్తి చంద్రరావు, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం, కల్లూరు మండల నాయకులు, కార్యకర్తలు, మోటివేషన్ క్లాస్ టీమ్ సుధాకర్, రంజిత్ & టీమ్ పాల్గొన్నారు.

# 'జిల్లాలో నార్కోటిక్స్ డ్రగ్స్ గంజాయిని నివారించాలి

## డిఐజి, ఛార్మినార్ జోన్- తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్.



**వికారాబాద్ జిల్లా, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో వార్షిక తనిఖీలలో భాగంగా, గౌరవ డిఐజి, ఛార్మినార్ జోన్ (జోన్ -VI), తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్ మంగళవారం నాడు జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు, కేసుల వివరాలు, మరియు వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు చాలా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. చెంగోముల్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి, ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే, వెంటనే స్పెషల్ సెర్చ్ ఆపరేషన్లు మరియు నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డిఐజి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలతో మర్యాదగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని, రౌడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ , అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్పి ఎన్. శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.